


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 7 ఏప్రిల్ 2025 6 పేజీలు




# మనువాడిన రామయ్య.. సిగ్గుపడిన సీతమ్మ



## - ఘనంగా సీతారాముల కల్యాణ మహోత్సవాలు

సూర్య వేల్పూర్, సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

శ్రీరాముడు ఆయన పేరేత్తగానే అందరికీ గౌరవం.... భక్తి భావం ఎన్నో సుగుణాలు ఉన్న పురుషోత్తముడు శ్రీరామనవమి సందర్భంగా ప్రస్తుత తరం వారు రాముడు జీవితంలోని కొన్ని ఘట్టాలను సుగుణాలను తమ జీవితంలోకి అనువయించుకొనడానికి శ్రీరాముడే ఆదర్శ ప్రాయుడు. నిత్యం సత్యమే పలకడం శ్రీరాముడు సుగుణాల్లో ఒకటి. అలాంటి స్వామివారి 14 ఏళ్ల అరణ్యవాసము అనంతరం పట్టాభిషేకాన్ని పొంది సీతమ్మ తల్లిని రామనవమి రోజున వివాహం చేసుకున్నాడు. ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన శ్రీరామచంద్ర ప్రభువు యొక్క కళ్యాణ సంబరాలను దేశం మొత్తం జరుపుకోవడం అదృష్టమని భావించవచ్చు.

(వివరాలు లోపలి పేజిల్లో)











## ఆ గ్రామంలో నీటి కరువు ఏ అధికారి ఆ గ్రామాన్ని పట్టించుకోలేక పోవడం గమనార్హం

సూర్య రాజంపేట / సదాశివనగర్

- ఎన్నిసార్లు విన్నవించిన చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు
- గ్రామస్తులు అందరూ కలిసి చందాలు వేసుకుని బోరు వేయించుకొని ఆదర్శంగా నిలుస్తున్న ఆ గ్రామస్తులు

2లో



## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య మోర్తాడ్

భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల అధ్యక్షులు (మిగతా 2లో)



# మనువాడిన రామయ్య- సిగ్గుపడిన సీతమ్మ

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగానే వేదమంత్రోత్సవాల మధ్య శ్రీ జనక మహారాజు కూతురు సీతమ్మను శ్రీ దశరథ మహారాజు పుత్రుడు శ్రీ రామచంద్ర ప్రభువునాకు కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది. శ్రీ సీతారామ చంద్రులు ఒకరినొకరు తలపై జిలకర బెల్లం పెట్టుకున్నారు. వివాహ సమయంలో శ్రీ సీతారామచంద్రల మధ్యన పెట్టిన అడ్డ పరదా చాటున శ్రీ సీతమ్మ తల్లి సిగ్గుపడుతూ కనిపించింది. ఇట్టి కనుల విందుగా చేసుకున్న వివాహాన్ని చూసి భక్తులు పరవశించిపోయారు. మన దేశానికి ఆదర్శప్రాయుడైన రామచంద్ర ప్రభువు జీవిత కాలంలో ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని ధర్మ మార్గాన్ని అనుసరించి ఆదర్శనీయుడుగా నిలిచిపోయాడని బ్రాహ్మణోత్తములు వివరించి చెప్పారు. వివాహానికి ముందుగా స్వామివారికి అభిషేక కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పట్టు వస్త్రాలను కట్టి స్వామివారిని అలంకరించి



పచ్చని పందిరి మధ్య వివాహ సంబరాన్ని నిర్వహించారు పడగల్ ,కోమన్ పల్లి, వేల్పూర్, తదితర గ్రామాలలో గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు వారి వారి ఆలయాల్లో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. గత ఐదు రోజుల నుండి స్వామివారి ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించి అంగరంగ వైభవంగా పచ్చని పందిళ్లు పూల అలంకరణలు సన్నాయి చప్పుళ్ల మధ్య భక్తుల జై శ్రీరామ్ నినాదాలతో శ్రీ సీతారామచంద్ర ప్రభువులు వివాహాన్ని చేసుకున్నారు. కళ్యాణ మహెూత్సవం అనంతరం అప్పగింతల కార్యక్రమాన్ని నాగవల్లి కార్యక్రమాన్ని నిర్వహించి సీతాదేవిని స్వామి వారి ఇంటికి సాగనంపారు. అనంతరం శ్రీ సీతారాముల వారిని సాయంత్రం వేళ రథోత్సవాన్ని నిర్వహించి గ్రామంలోని ప్రతి వీధి వీధిన రథాన్ని తిప్పుతూ సంబరాలను నిర్వహించారు. వివాహ మహెూత్సవానికి వచ్చిన భక్తులకు గ్రామ అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలు పెద్దల ఆనంద ఉత్సవాల కేరింతల మధ్య స్వామి వారి ఉత్సవాన్ని పూర్తి చేశారు.

**- వేల్పూర్‌లో ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు**

వేల్పూర్ మండల కేంద్రంలోని రామాలయంలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజలకు ప్రశాంత్ రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు రామాలయంలో పిల్లలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నయనానందకరం రాములోరి కళ్యాణం

**సూర్య మోర్తాడ్**

శ్రీరామనవమి పర్వదిన వేడుకలు మండలం పరిధి అన్ని గ్రామాల్లోనూ అత్యంత వైభవోపేతంగా జరిగాయి. ప్రత్యేకంగా ఈ సారి శ్రీరామనవమి ఆదివారం రావడంతో సంబరాలు అంబరానంటాయి. అన్ని ఆలయాల్లోను సీతా రాముల కళ్యాణోత్సవాలను అభిజిత్ ముహూర్తం లో వేద పండితులు నిర్వహించారు. నయన శోభితంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మోర్తాడ్ మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం వేకువ జామున ఆలయంలోని అర్చామూర్తులకు అలంకరణ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో భక్తులందరికీ అభిషేక జలాలతో సంప్రోక్షించారు. అర్చన, అలంకారం, నైవేద్యం అనంతరం క్యూ లైన్ లో వేచి ఉన్న భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మధ్యాహ్నం అభిజిత్ లగ్న సమయంలో సీతారాముల కల్యాణోత్సవాన్ని వేద పండితులు నేత్రపర్వంగా నిర్వహించారు. స్థానిక శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయం నుండి ఉత్సవమూర్తులను ఎదుర్కోళ్ల కార్యక్రమంలో ఊరేగింపుగా తీసుకువచ్చి రామాలయంలో జరిగిన కళ్యాణోత్సవంలో వేదొక్తంగా కళ్యాణం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టగా అధిక సంఖ్యలో భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం వరకు కూడా అన్నదానం కొనసాగుతూనే ఉంది. సాయంత్రం రత హెూమం రతబలి అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన రథంలో స్వామివారి ఉత్సవమూర్తులను వేయించింపచేసి రథోత్సవాన్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



గాండ్లపేట్, సుంకేట్, పాలెం, తోర్తీ, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లోనూ శ్రీ సీతారాముల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులందరికీ పాయసం, వడపప్పులను అందజేశారు. అన్ని గ్రామాల్లోనూ అన్నదాన కార్యక్రమాలతో పాటు హనుమన్ దీక్షపరులు ఉండడంతో వారి ఆధ్వర్యంలో భజన సంకీర్తనలు జరిగాయి. రామజ్యోతి ఊరేగింపులను ఆయా గ్రామాలలో నిర్వహించారు. గ్రామాలలో ఎటు చూసినా శ్రీరామనవమి సందడి కనిపించింది. ఉగాది నుండి శ్రీ రామ నవమి వరకు వసంత నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇలాంటి భక్తులంతా ఆలయాలకు చేరుకుని ఉత్సవాల్లో భాగస్వాములై మొక్కులు చెల్లించుకున్నారు.

## ఎందరో మహనీయులు త్యాగఫలమే బిజెపి పార్టీ 15 రాష్ట్రల్లో అధికారం

**- బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి**

**సూర్య,లింగంపేట్**



ఎందరో మహనీయుల త్యాగ ఫలమే భారతీయ జనతా పార్టీ రెండు ఎంపీ సీట్లతో ప్రారంభమై నేడు 15 రాష్ట్రాల్లో అధికారం చేపట్టిందని లింగంపేట్ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ అన్నారు.ఆదివారం లింగంపేట్ మండల కేంద్రంలోని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతి కుమార్ మాట్లాడుతు భారతీయ జనతా పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయులు ఎందరో ఉన్నారని అన్నారు. భారతదేశంలో నరేంద్ర మోడీ పాలన ప్రపంచ దేశాల్లో గొప్ప దేశంగా మారి భారతదేశం లోని అన్ని వర్గాలకు ప్రజలకు సమన్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు,మండల ప్రధాన కార్యదర్శి రామచందర్, మండల ఓబీసీ అధ్యక్షుడు అంద్యాల ఉదేశ్, మండల కిసాన్ సంఘ్ అధ్యక్షుడు చేపూరి పోశెట్టి, మండల భూత్ అధ్యక్షుడు భీమయ్య,బిజెపి నాయకులు నవీన్ కుమార్,విష్ణు,సుభాష్ పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య- నవీపేట్**

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అధ్యక్షులు ద్యాగ సరిన్ మాట్లాడుతూ. జనసంఘ్ గా ప్రస్థానాన్ని ప్రారంభించి జనతా పార్టీగా ఉనికిని చాటుకొని నేడు దేశంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ కొనసాగుతుందని అన్నారు. 1980 ఏప్రిల్ 6న డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ, పండిట్ దిన్దాయాల్ ఉపాధ్యాయ లు కలిసి బిజెపి పార్టీని స్థాపించారని వారు స్థాపించిన బిజెపి ఈరోజు దేశంలోనే అత్యధిక కోట్ల మంది కార్యకర్తలతో రూపుదిద్దుతుందని వెల్లడించారు. 45 సంవత్సరాలుగా బిజెపి పార్టీ కోసం హర్నిశలు కష్టపడుతున్న కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుకున్నారు. రానున్న రోజులలో భారతీయ జనతా పార్టీ తెలంగాణలో విజయం సాధించడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు రాజేందర్ గౌడ్, ఆనంద్, రామకృష్ణ బీజేవైఎం జిల్లా నాయకులు పిల్లి శ్రీకాంత్, పార్టీ సీనియర్ నాయకులు భూషణ్, రాము, గోపాల్, సాయన్న, భోజన్న తదితరులు పాల్గొన్నారు.



## భద్రాచలం గురించి విశిష్టతను అలనాటి జ్ఞాపకాలను గుర్తుచేసిన షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ తన పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.2018 సంవత్సరంలో మండలి ప్రతిపక్ష హెూదాలో మాజీ మంత్రి మాజీ మండలి ప్రతిపక్ష నేత మహమ్మద్ అలీ షబ్బీర్ గారు భద్రాచలంలోని స్వామివారి కల్యాణ మహెూత్సవం.పట్టాభిషేకంలో పాల్గొన్న సందర్భంగా అక్కడి వేద పండితులు షబ్బీర్ అలీ కి భద్రాచల రాముని ఆలయా నిర్మాణాన్ని వివరిస్తూ అప్పటి నిజాం ప్రభువు తానిషా దగ్గర పనిచేసే గోపన్న (భక్త రామదాసు) ఖజానా నుండి సొమ్మును తీసి ఆలయాన్ని నిర్మిస్తాడు భక్త రామదాసు బందీగా చేసినప్పుడు రామలక్ష్మణులు ఒక ముస్లిం అయినా తానేశాకు కలలో వచ్చి ఆ సొమ్మును తిరిగి ఇచ్చేస్తారు అప్పటినుండి ప్రతి సంవత్సరం నిజాం నవాబ్ నుండి శ్రీ సీతారాముల కల్యాణ మహెూత్సవానికి ప్రతియేటా ముత్యాల తలంబ్రాలను పంపే ఆనవాయితీకి 1726 సంవత్సరంలోనే నిజాం ప్రభువులు శ్రీకారం చుట్టారు. ఆనాటి నుంచి ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ సంప్రదాయం కొనసాగుతూనే వుంది. అని వివరించారు అలాగే సంవత్సరానికి ఒక రోజు మాత్రమే ప్రదర్శించే మ్యూజియాన్ని ప్రత్యేకంగా షబ్బీర్ అలీ గురించి తెరిపించి ప్రదర్శించడం జరిగింది అప్పుడు ఈ జ్ఞాపకాలను కామారెడ్డి జిల్లా ప్రజలతో ఆయన పంచుకున్నారు. శ్రీరామనవమి విశిష్టత గురించి ఆయన చాలా గొప్పగా వివరించి వర్ణించినాడు సీతారాముల కళ్యాణం ప్రత్యేకత సంతరించుకుంటుందని ఆయన అన్నారు. పండుగ మరుపురాని శ్రీరామనవమి ఆయన కొనియాడారు.

## శ్రీరామ నవమి వేడుకల్లో పోచారం.

**సూర్య- బాన్సువాడ**




శ్రీరామ నవమి సందర్భంగా ఆదివారం బాన్సువాడలోని పలు ఆలయాల్లో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీరామనవమి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి సతి సమేతంగా పాల్గొన్నారు. బాన్స్వాడ పట్నంలోని శ్రీరామ కాలనీ రామాలయం, బాన్సువాడ రూరల్ మండలం దేశాయిపేట రామాలయం, కొల్లూరు రామాలయం, తిర్మలాపూర్ రామాలయం,బీర్కూరు మండల కేంద్రంలోని రామాలయంతో పాటు పోచారం స్వగ్రామైన పోచారం రామాలయాలలో జరిగిన సీతారాముల కళ్యాణంలో సతీమణి శ్రీమతి పుష్పతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారితోపాటు వారి కుటుంబ సభ్యులు పోచారం శంభు రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి , బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లాలోని గాంధారి మండలం రామలక్ష్మణ్ పల్లి గ్రామం నందు శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీత రామ కళ్యాణ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యక పూజలు నిర్వహించి సీత రాములవారి ఆశీస్సులు అందుకున్న %మీాూ% మదన్ మోహన్ . ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు మాట్లాడుతూ ముందుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు శ్రీ రామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. సీత రాములవారి ఆశీస్సులు ఎల్లారెడ్డి ప్రజలకు ఎల్లపుడు ఉండాలని ప్రజలు ఎల్లపుడు సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అభిమానులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# బిజెపి జెండా ఆవిష్కరణ చేసిన మాజీ కౌన్సిలర్

**సూర్య రాజంపేట**

భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలో బీజేపీ శ్రేణులు ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి మాజీ కౌన్సిలర్ అవధూత నరేందర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ స్థాపన దినోత్సవం శ్రీరామ నవమి రోజున జరగడం ఎంతో శుభసూచకమని పేర్కొన్నారు. దేశంలోని ప్రతి ఒక్క ప్రాంతంలో బీజేపీ వ్యాప్తి



చెందుతూ, ప్రజల మద్దతును పొందుతోందని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలో గౌరవప్రదమైన స్థానానికి చేరిందని, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు అమలవుతున్నాయని తెలిపారు. రాబోయే తెలంగాణ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల అధ్యక్షుడు సావుసాని సంపత్ రెడ్డి, మండల బీజేవైఎం అధ్యక్షుడు సతీష్ రెడ్డి, గ్రామ అధ్యక్షులు సాయి రెడ్డి, రాజిరెడ్డి, కమ్మరి నాగరాజు, ప్రభాకర్, దగ్గి నరేష్, గిరిధర్, సిద్ధరాములు, సంజీవరెడ్డి, సాదుల ప్రవీణ్, గంగారాం, చంద్రం, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకను సందడి చేస్తున్న కార్యకర్తల ఉత్సాహం అక్కడి వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చింది.

# పిల్లలూ వేసవిలో జాగ్రత్త

**సూర్య రాజంపేట**

రాజంపేట ఎస్సై పుష్ప రాజ్ పాటి వెళ్ళాలని, మైనర్లకు దిచక్రవాహనాలు నడవమని చెప్పవద్దన్నారు. మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు ఇవ్వవద్దని ఇవ్వాల్సి అవసరం అయితే తమ కను చూపు మెదలోనే ఉండే విధంగా చూసుకోవాలని అన్నారు. వీలైనంత వరకు పిల్లను ఇంట్లోనే ఉంచుకోని సాంస్కృతి,సాంప్రదాయాలు నేర్పించా వేసవి కాలంలో తల్లితండ్రులు తమ పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తద్వార పిల్లలలో నైపుణ్యతను బయటకు తీయాలని సూచించారు. చాలని రాజంపేట ఎస్సై పుష్పరాజ్ సూచించారు. శనివారం ఆయన మన పిల్లలను ఖాళీగా ఉంచకుండా పిల్లకు ఆసక్తి గల అంశాలపై శిక్షణ ఇప్పిం తెలంగాణతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత వాలని తల్లితండ్రులు తమ పిల్లలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలని శాలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఎంత కోరారు. ఎండలు శ్రీమంగా ఉండడంతో ఆరుబయట తిరగకుండా చూసు పనిలో ఉన్న సరే పిల్లలపై ఓ కన్నేసి ఉంచాలని సూచించారు. తమ పిల్ల, కోవాలని పిల్లలను ఎల్లవేళలా కనిపెట్టుకోని ఉండాలని మితిమీరి ఆంక్షలు లను బావుల వద్దకు, చెరువుల వద్దకు చేపలు పట్టేందుకు పంపించరాదని అతి స్వేచ్ఛ పనికి రాదని అప్రమత్తంగా వ్యవహరించి పిల్లలపై జాగ్రత్తలు ఈత నేర్పించాల్సిన అవసరం అయితే తల్లి తండ్రులు వారికి తోడుగా తీసుకోవాలని తల్లితండ్రులకు సూచించారు.



### తాడ్వాయి మండల కేంద్రంలో
## మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలి

### - తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం
### - ఈ నేల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో ఈ నెల 14వ తేదీ సోమవారం రోజున అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన



శిబిరానికి సంబంధించిన కరపత్రాలను తాడ్వాయి మండల కేంద్రంలో విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్, ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, అధ్యక్షులు జమీల్ హైమద్ లు మాట్లాడుతూ తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 20 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని వేసవికాలం కావడం వలన వారికి కావలసిన రక్త నిలువలు లేకపోవడంతో చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వారి ప్రాణాలను కాపాడడం కోసం అంబేద్కర్ జయంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది తలసేమియా వ్యాధితో బాధపడుతున్నారని వారి ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ, వెంకట్ రెడ్డి,బండారి సంజీవులు, శివాజీ,సంజీవులు,అఖిల్ రావు మహిపాల్, చిరంజీవి,నరేష్,సంతోష్,వినయ్,గఫూర్ లు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

## బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ జెండాను ఎగరవేసి ఘనంగా నిర్వహించారు. బిజెపి పార్టీ 45 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి కార్యకర్తలు టపాకాయలు కాల్చి మిఠాయిలు పంచుకొని సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అచ్చాయి రమేష్, బాల్కొండ ఇన్చార్జ్ మల్కన గారి మోహన్, గంగారెడ్డి, తీగల మోహన్, పొన్నాల గంగారెడ్డి, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా బిజెపి పార్టీ ఆవిష్కరణ దినోత్సవ కార్యక్రమం
## పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా పార్టీ అధ్యక్షులు
### -నీలం చిన్న రాజులు

**సూర్య కామారెడ్డి**

బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని పలు వార్డులో బిజెపి జండాలని ఆవిష్కరించి ఘనంగా వేడుకలు నిర్వహించుకున్నారు. అందులో



భాగంగా పట్టణంలోని దేవునిపల్లి ప్రాంతంలో 12వ వార్డులో బిజెపి జెండాను జిల్లా పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు జండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో అటు దేశంలో ఇటు రాష్ట్రంలో హిందువుల యొక్క రక్షణ కొరకు పని చేస్తుందని సబ్కవికాసరే ఉద్దేశంతో బిజెపి నాయకులు పనిచేస్తున్నారని ఆయన అన్నారు ఈ సమావేశంలో కామారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు సుధారాణి రజనీకాంత్ రావు 198 బూత్ అధ్యక్షుడు పెద్దల గోపాలరావు సహాయ కార్యకర్తలతో కలిసి బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిరికొండ ప్రభాకర్ శేఖర్ నవీన్ గోవర్ధన్ రవీందర్ కాంటలే రజినీకాంత్ రాము ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగా పనిచేస్తా

### - టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**సూర్య- బిక్కనూర్**

తాను ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తగానే పనిచేస్తానని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. ఆదివారం ఆయన పుట్టినరోజు



సందర్భంగా జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచనల మేరకు పార్టీలో సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఇంద్రకరణ్ రెడ్డిని సన్మానించిన వారిలో జిల్లాలోని వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు

## వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**సూర్య- బిక్కనూర్**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో బిజెపి జెండాను మండల పార్టీ అధ్యక్షులు ఉప్పరి రమేష్ స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజల అభివృద్ధి అభివృద్ధికి కృషి చేస్తుందని, భారతీయ జనతా పార్టీ ఆవిర్భావం తర్వాత దేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా నిలిచిందని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అత్తెలి తిరుమలేష్,జిల్లా కార్యవర్గ సభ్యులు బసవ రెడ్డి, రవీందర్ రెడ్డి,కిసాన్ మోర్చా అధ్యక్షులు జైపాల్ రెడ్డి,జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు యాదగిరి గౌడ్, సుధాకర్, రంజిత్, కుమ్మరి నరేందర్, మల్లారెడ్డి,నవీన్ బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## పోలీసులు వాహనాలు తనిఖీ
## ప్రయాణికులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**సూర్య రాజంపేట / సదాశివనగర్**

కామారెడ్డి జిల్లా మండలంలో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ వద్ద ఏఎస్ఐ గంగాసాగర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు వాన దారులకు పలు సూచనలు చేసినారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మైనర్లకు



వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని వారు అన్నారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ లైసెన్స్ ఆర్ సి దగ్గర ఉంచుకోవాలని వారు అన్నారు ప్రతి ఒక్క వాహనదారుడు సీట్ బెల్ట్ ధరించాలని వాన దారులకు పోలీసులు సూచించారు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నివారణ అరికట్టవచ్చుని ఏఎస్ఐ గంగాసాగర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగాసాగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల్లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆదివారం కార్యకర్తల ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్



నగర్, నర్వ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల ఇన్చార్జి శివాజీ పాటిల్, మహమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రాజు  మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతోంది అన్నారు. కార్యకర్తలంతా పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సతీష్, శ్రీకాంత్, రాంప్రసాద్, రాజా గౌడ్, స్వామి, సంతోష్,ప్రవీణ్, నాగరాజు,కృష్ణ, సంతోష్ పోశయ్య, వెంకట్రాంరెడ్డి, చౌహన్, సతీష్, ధర్మ,మోహన్, రాములు సాయిబాబా లతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

### - బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు

**సూర్య కామారెడ్డి**

బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని పార్టీ కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చినరాజులు అన్నారు. ఆదివారం భారతీయ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయా వార్డులలో పార్టీ జెండాలను



ఎగురవేశారు. కామారెడ్డి పట్టణంలోని 46 వార్డులో భారతీయ జనతా పార్టీ జెండా ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నేతృత్వములు భారత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిజెపి గెల పని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి రవీందర్రావు స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జాయిన్ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ నాయకులు రవీందర్ విట్టల్ నరేందర్ వేణు భరత్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం

**- సీతారాముల కల్యాణం తిలకించేందుకు తండోపతండాలుగా భక్తులు**

**- ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసిన సిద్ధి వంశీయుల పరివారం**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో అతి పురాతనమైన రామాలయం లో శ్రీరామ నవమి నీ పురస్కరించుకొని లో సీతారాముల కల్యాణం.. అంగరంగ వైభవంగా జరగింది. ఇందుకోసం రామాలయాన్ని అందంగా ముస్తాబైంది. ఆలయ ధర్మకర్తలు సిద్ధి రామకిషన్ గుప్తా, సిద్ధి రాజేశ్వర్ గుప్తా, సిద్ధి శంకర్ గుప్తా ల కుమారులు, స్వామి కి అమ్మవార్లకు పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు ను సిద్ధి వంశీయుల ఇంటి నుండి మేల తాళాలతో రామాలయం కు తరలి వెళ్లారు అక్కడ సీతారాముల వారి కి సమర్పించారు. కన్నుల పండువగా శ్రీ సీతారాముల కల్యాణం.ను వేద బ్రాహ్మణోత్తములచే సీతారాముల కల్యాణాన్ని జరిపించారు శిల్పకళాశోభితమైన స్వామివారి కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు కల్యాణ మహోత్సవం





ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ను వేద బ్రాహ్మణులైనా ప్రణయ్ జోషి కళ్యాణం జరిపిస్తూ జనక మహారాజు, కూతురు సీతాదేవి దశరథ మహారాజుల కుమారుడు శ్రీరామచంద్రమూర్తి వారి గుణగణాలను, అందచందాలను వర్ణిస్తూ వారు నివసించిన ప్రాంతాలను వినసొంపుగా చెప్పూ భక్తులను మైమరిపిస్తు సీతారాముల కల్యాణం ను చూడముచ్చటగా కన్నుల పండుగా జరిపారు ఈ కల్యాణాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అభిజిత్ లగ్నం లో సీతారాముల కల్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చి సీతారాముల తలంబ్రాలను కళ్ళకు అద్దుకుంటూ సీతారామచంద్ర దర్శనాన్ని చేసుకుని వేద బ్రాహ్మణుల ఆశీస్సులు పొందారు ఈ కల్యాణ మహోత్సవానికి తరలివచ్చిన భక్తులకు సిద్ధి వంశీయుల పరివారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కల్యాణాన్ని తిలకించేందుకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం కు చెందిన వ్యాపార వేత్తలు భక్తులు పిల్లలు పెద్దలు మండే ఎండలను లెక్కచేయకుండా తరలివచ్చారు వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పెద్ద పెద్ద షామియానాలు వేసి చల్లటి నీటిని అందించారు పల్లకిలో ఊరేగుతు పురవీధుల్లో వస్తున్న సీతారామచంద్ర స్వామి .సీతారామచంద్రమూర్తి కళ్యాణం జరుపుకుని సీతాదేవితో పల్లకిలో రాత్రి 9 గంటలకు ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని రామాలయం నుండి ప్రధాన రహదారి మీదుగా సిద్ధి వంశీయుల ఇంటికి మేళ తాళాలతో ఊరేగింపుగా పురవీధుల్లో ఊరేగుతూ వస్తున్న స్వామివారికి పురవీధుల్లోని మహిళలు మంగళ హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతూ సిద్ధి వంశీయుల ఇంటికి తరలి రావడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిద్ధి వంశీయులు అయిన సిద్ధి రామకిషన్ గుప్తా, సిద్ధి రాజేశ్వర్ గుప్తా, సిద్ధి శంకర్ గుప్తా, ల కుమారులు కుమార్తెలు కోడళ్ళు దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు.

# రాజంపేట మండల కేంద్రంలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన గ్రామస్తులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కృపా కటాక్షలతో ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో రాజంపేట మండల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# మండలంలో ఘనంగా సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



మండలంలోని రెంజల్, బాగేపల్లి, కందకుర్తి ,తాడిబిలోలి, సాటా పూర్, నీలా క్యాంప్ గ్రామాలలో సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకలను అంగరంగ వైభవం నిర్వహించారు. ఆదివారం ఉదయం నుండి ఆలయాల వద్ద పుష్పాలంకరణలతో దేదీప్యమానంగా ఆలయాలను సుందరంగా ముస్తాబు చేశారు. సీతారామచంద్రమూర్తి విగ్రహాలకు కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పట్టు వస్త్రాలను సమర్పించి కల్యాణాన్ని కన్నుల పండగ చేపట్టారు. అనంతరం సాయంత్రం సమయంలో శ్రీరామచంద్రమూర్తి విగ్రహం ఉత్సవాలతో పల్లకి సేవ చేపట్టారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు, గ్రామ అభివృద్ధి కమిటీ నిర్వాహకులు, ఆలయ కమిటీ నిర్వాకులు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామాలయాల్లో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

**-భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు - ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు**

**సూర్య నిజాంసాగర్**

మండలంలోని అచ్చంపేట వడ్డేపల్లి గ్రామాల్లోని శ్రీరామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. వడ్డేపల్లి లో గ్రామంలోని విఠలేశ్వర ఆలయం నుండి సీతాదేవి రామలక్ష్మణుల విగ్రహాలను ఊరేగింపుగా బ్యాండ్ మేలాతో భాజా భజంత్రీలతో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రామాలయం వరకు ఎదుర్కొని వచ్చారు. అనంతరం శ్రీరామాలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం జరిపారు. వడ్డేపల్లి రామాలయంలో పూజారి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు జరుగగా అచ్చంపేట రామాలయంలో పూజారి సంజీవ్ రావు పంతులు ఆధ్వర్యంలో





సీతారాముల కళ్యాణ మహోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కళ్యాణ మహోత్సవానికి ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ కళ్యాణ మహోత్సవానికి మండలం నుండే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కళ్యాణ మహోత్సవము అనంతరం ఆలయాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సంధ్యారాణి ప్రజా పండరి, విట్టల్ రెడ్డి, మాజీ ఎంపిటిసి రాజారాం, పెద్దలు జంబు రెడ్డి సార్, బాగా రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాంచందర్ రెడ్డి, గంగారెడ్డి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్దన్ రెడ్డి, బంగ్లా నారా గౌడ్, డాక్టర్ ప్రభాకర్, కమ్మరి రాములు, ఎముల సాయిలు, ఏముల అంజయ్య, అనిల్ రెడ్డి, కమ్మరి రాములు, బంజ గంగారాం, డి లక్ష్మయ్య, చింతకాయల లక్ష్మణ్, సాలె గంగాధర్, కిష్టా గౌడ్, బాబా గౌడ్, నారాయణ, శ్రీకాంత్, గాండ్ల పండరి, సాయ గౌడ్, విట్టల్ గౌడ్, లక్ష్మయ్య సార్, మాజీ సర్పంచ్ మంద బలరాం, కిరణ్, సత్యనారాయణ, చాకలి రమేష్, బంగ్లా ప్రవీణ్, కృష్ణ, లతోపాటు ఆయా గ్రామాల ఆలయ కమిటీల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. శ్రీరామనవమి వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిజాంసాగర్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు. శ్రీరామనవమి వేడుకలు పూర్తయ్యే వరకు ఆలయాల వద్ద కానిస్టేబుళ్లు విధులు నిర్వహించారు.

# నిజామాబాద్ ఖిల్లా రామాలయంలో ట్రాన్స‌జెండర్ల వివాహం

**సూర్య - మోపాల్ .**



నిజామాబాద్ నగరంలోని ఖిల్లా రామాలయంలో ఆదివారం శ్రీ రామ నవమిని పురస్కరించుకొని ఓ అరుదైన ఘటం చోటుచేసుకుంది. నిజామాబాద్ కు చెందిన ఓ ట్రాన్సజెండర్ జంట వివహం చేసుకున్నారు. ప్రతి యేటా భద్రాచలం, వేములవాడ, తదితర పుణ్యాక్షేత్రాల్లో ఇది అనవాయితీగా వస్తోంది. కానీ ఈ ఏడాది తొలిసారిగా జిల్లా కేంద్రంలోని రామాలయంలో ట్రాన్స్ జెండర్లు వివహం చేసుకున్నారు. దింతో భక్తులు వీరి పెళ్లిని చూసి ఆచ్చర్యపోయారు.

# లింగంపేటలో అంగరంగ వైభవంగా సీత రాములోరి కళ్యాణం

**-ఎడ్లబండ్ల ప్రదర్శన**

**-పలు గ్రామాల్లో అన్న సంతార్పణం**

**సూర్య,లింగంపేట్**



లింగంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలోని రామాలయ మందిరంలో ఆదివారం సీత,రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు. సాయంత్రం లింగంపేట్ రామాలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన గ్రామస్తులు నిర్వహించారు.బానాపూర్,శెట్పల్లి, భవానిపేట్, వివిధ గ్రామాల్లో ప్రజలు శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో పలు గ్రామాల్లో భక్తులకు అన్న సంతార్పణం చేశారు.ఎలాంటి గొడవలు జరగకుండా లింగంపేట ఎస్సై వెంకట్రావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కందకుర్తిలో శ్రీరామ నవమిని పురస్కరించుకొని కుస్తీ పోటీలు

**సూర్య రెంజల్**



మండలంలోని కందకుర్తి గ్రామంలో శ్రీరామనవని పురస్కరించుకుని కుస్తీ పోటీలను నిర్వహించినట్లు గ్రామ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆదివారం కుస్తీ పోటీలలో మహారాష్ట్ర- యుపి- ఢిల్లీ నుండి మల్లయోధులు పాల్గొన్నారు. శ్రీరామ నవమి సందర్భంగా గ్రామ ఆనవాయితీ, సంప్రదాయం మేరకు గత 45 సంవత్సరాలు నుండి కుస్తీ పోటీలను కుల మతాలకు అతీతంగా, సామరస్యంగా నిర్వహించడం జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచ్ మిర్జా కలీం బేగ్ తెలిపారు. మొదటి విజేతకు 10 తులాల వెండి బహుమతిని నాందేడ్ కు చెందిన రాజు పాటిల్ గెలుపొందాడు. రెండో మహారాష్ట్రకు చెందిన మరో మల్ల యోధుడికి ఐదు తులాల వెండి బహుమతిని అందజేశారు. సుమారు లక్ష రూపాయల వరకు కుస్తీ పోటీలను చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ యోగేష్, గ్రామ పెద్దలు శివప్ప, శంకర్, రమేష్, ఫిరోజ్, సిరాజ్,కమిటీ నిర్వాకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా సీతారాముల కళ్యాణం

**సూర్య- బిక్కనూర్**



శ్రీరామనవమి సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం స్థానిక నగరేశ్వర ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా కొనసాగింది. పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు పురం రాజమౌళి దంపతుల ఆధ్వర్యంలో రాములోరి కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అంతకుముందు ఉత్సవమూర్తులను పట్టణంలోని పురవీధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకువచ్చి వేద బ్రాహ్మణ మంత్రోచ్చాల మధ్య కళ్యాణాన్ని నిర్వహించారు. అనంతరం మహిళలు ఒడి బియ్యం సమర్పించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు, భక్తులు, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు


# లొద్ది రామన్న కల్యాణ వేడుకల్లో పాల్గొన టిపిసిసి చీఫ్

**సూర్య,భీమ్‌గల్ :05**

లొద్ది రామాలయం అభివృద్ధి కోసం కృషి చేస్తానని రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆదివారం శ్రీరామనావమి సందర్భంగా ఆయన భీమ్‌గల్ మండలం పిప్రి గ్రామంలోని లొద్ది రామాలయంలో కుటుంబ సభ్యులతో కలిసి రాములవారి కల్యాణ వేడుకల్లో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ దంపతులు,రాష్ట్ర ఖనిజా అభివృద్ధి చైర్మన్ అనిల్ ఈరవత్రి,ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ బిన్ హమ్దాన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు బాధ్యతలు తీసుకున్న తర్వాత మొదటిసారి సొంత మండలానికి వచ్చిన సందర్భంగా ఆయనకు బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జ్ సునీల్ కుమార్ అలాగే పార్టీ శ్రేణులు వేల్పూర్ X రోడ్డు దగ్గర ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి దాదాపు 100 కార్లతో ర్యాలీగా టిపిసిసి చీఫ్ సొంత మండలం భీమ్‌గల్ కు బయలుదేరారు.



అక్కడ పార్టీ నాయకులు, కార్యకర్తలు గజామాలతో ఘనస్వాగతం పలికారు.స్థానిక సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు.అనంతరం పిప్రి లొద్ది రామాలయానికి బయలుదేరి రాములవారి కల్యాణ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ 1969లో ఈ ఆలయాన్ని తన తండ్రి బొమ్మ గంగాధర్ గౌడ్ నిర్మించారని తెలిపారు.ఈ రామాలయం అంటే మా కుటుంబానికి ఎంతో నమ్మకమని తెలిపారు. మొదటిసారిగా ఈ రామాలయంలో సీతారామల కళ్యాణం వేడుకలో పాల్లోనడం చాలా సంతోషంగా,ఆనందంగా ఉందన్నారు.ఈ ఆలయం దినదినాభివృద్ధి చెందుతుంది కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో లొద్ది రామాలయం, లింబాద్రి గుట్ట అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.తన సొంత గ్రామమైన రహత్ నగర్ లోని లలిత దుర్గా ఆలయం అభివృద్ధికి కోరకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.50లక్షల ప్రొసీడింగ్స్ ని ఆయన గ్రామస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగేష్ రెడ్డి, నరాల రత్నాకర్,మాజీ మున్సిపల్ చైర్మన్ కన్నె సురేందర్,మండల అధ్యక్షుడు బోధిరే స్వామి ,టౌన్ అధ్యక్షుడు జేజే నర్సయ్య, ఎస్సి ఎస్టీ సెల్ అధ్యక్షులు పర్స అనంత రావు గోపాల్ నాయక్,బీసీ సెల్ అధ్యక్షుడు కోరాడి రాజు, సీనియర్ నాయకులు బోజాగౌడ్, మల్లెల లక్ష్మణ్ ,జిల్లా యూత్ అధ్యక్షుడు విపుల్ గౌడ్, ఉపాధ్యక్షుడు నాగేంద్రబాబు,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు చరణ్ గౌడ్, పల్లె శేఖర్, కోరడి బద్రి,యూత్ నాయకులు వక మహేష్,పలువురు నాయకు కార్యకర్తలు, పాల్గొన్నారు.





## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం


**- పాల్గొన్న భక్తులు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

శ్రీరామనవమి సందర్భంగా సాయిబాబా గుడి విద్యా నగర్ లో సీతారామచంద్రుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది ఈ సందర్భంగా ఉదయం 8 గంటలకు స్థానిక శివాలయం నుండి దేవతామూర్తుల ఎదుర్కొల్లును మహిళల కోలాటాల మధ్య ఊరేగింపుతో సాయిబాబా గుడికి చేరుకొని విగ్రహాలను ప్రతిష్టించి శాస్త్రోపేతంగా వేదపండితులచే సీతారాముల కళ్యాణం నిర్వహించడం జరిగింది. మునుపెన్నడు లేని విధంగా కళ్యాణమనకు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఆ తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించి అన్నప్రసాద వితరణ సుమారు రెండు వేలమందికి చేయడం జరిగింది సీతారామలక్ష్మణులు మరియు ఆంజనేయ స్వామి రూపంలో చిన్నారుల వేషధారణ అందరినీ అలరింపజేసింది.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కుంభాల రవియాదవ్,కైలాస్ సంతోష్,పొగాకు శ్రీనివాస్,జాక్సాని చందు,కొడిపాక సత్యం,మ్యాడం కృష్ణమూర్తి,జూలూరి వాసరయ్య,ఆకుల గౌరీ శంకర్,గజవాడ రవికుమార్,బాలకిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హరిహర కాలనీలో ఆదివారం కనుల పండుగగా సీతారాముల కళ్యాణం జరిగింది. ఈ కార్యక్రమంలో వేద పండితులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కాలనీవాసులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎంతో భక్తిశ్రద్ధలతో కాలనీలోని మహిళలు పురుషులు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాముల కృపకు పార్థులయ్యారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు చిన్న రాజు మధుసూదన్ రావు వజీర్ శ్యామ్ రావు కుమ్మరి రాములు తో పాటు మహిళలు కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## బాన్సువాడ లో శ్రీరాముని శోభాయాత్ర

**సూర్య -బాన్సువాడ**



శ్రీ రామనవమి సందర్భంగా బాన్సువాడ పట్టణంలో ఆదివారం శోభాయాత్ర వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్త జన సందోహం మధ్య ఈ ర్యాలి అంగరంగ వైభవంగా ముందుకు సాగింది. జెండా గల్లి లోని పెద్ద హనుమాన్ మందిరం నుంచి ప్రారంభమైన శోభాయాత్ర గాంధీ చౌక్, తాడ్కోల్ చౌరస్తా, బస్టాండ్, మొదలగు ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది. పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో అట్టహాసంగా శోభయాత్రను నిర్వహించారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

## నాగిరెడ్డిపేట లో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**సూర్య, నాగిరెడ్డి పేట్**



శ్రీరామనవమి పండుగను పురస్కరించుకుని మండలంలోని గోపాల్ పేట్, తాండూర్, మాటూర్, ధర్మారెడ్డి, గ్రామాలలో ఆదివారం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితుల ఆధ్వర్యంలో భక్తులు కన్నుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం వేళలోనే మండల కేంద్రం గోపాల్ పేట్, తాండూర్ గ్రామ ప్రధాన వీధులలో శ్రీ సీతా రామలక్ష్మణ, ఆంజనేయ ఉత్సవమూర్తులను మహిళా, పురుష భక్తులు మంగళ హారతులతో, శ్రీరామ నామ నినాదాలతో పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. వేద పండితులు ఉత్సవ మూర్తులకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని రామాలయంలో వేద మంత్రోచ్చారణల మధ్య సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా జరిపించారు. సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు మండలంలోని పలు గ్రామాల నుండి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య బాల్కొండ /ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రం లో బిజెపి మండల నాయకులు, కార్యకర్తల మధ్య అంగరంగ వైభవం గా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బిజెపి మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ ఆద్వర్యంలో జెండా ఎగురవేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం గ్రామ ప్రజలకు కార్యకర్తలు మిఠాయిలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లాకిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు ముస్కు నర్సయ్య, విక్రమ్,నర్సయ,గోపినాథ్, దిలీప్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని సిద్ధ రామేశ్వరనగర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన శ్రీ సీతారాముల కల్యాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి పుస్తె మట్టెలు, తలంబ్రాలను, పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారాముల దీవెనలతో రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఉన్నారు

## ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య రెంజల్**



భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవం వేడుకలను మండల కేంద్రంలో జెండా ఆవిష్కరణ చేసి, వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మేక సంతోష్ మాట్లాడుతూ... బిజెపి దేశంలో అధికారం చేపట్టిన నుండి నేటి వరకు దేశ సంక్షేమ రక్షణ కొరకు ప్రవేశపెట్టిన బిల్లుల హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో పెట్టుకుని కరోనా సమయంలో నుండి ఉచితంగా ఐదు కిలోల రేషన్ను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గోపికృష్ణ, కార్యదర్శి రాజు, బిజెపి నాయకులు గోపాల్ రెడ్డి, కిషోర్, శ్రీనివాస్, రవి ,సాయిబాబా, ఒడ్డెన్న, అంజయ్య, పోచయ్య, మధు, సాయిబాబా, సాయిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంగ రంగ వైభవంగా రాములోరి కళ్యాణం

**సూర్య- బాన్సువాడ**



శ్రీరామ నవమి సందర్భంగా ఆలయాల్లో సీతారామ కళ్యాణ మహోత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహించారు. బాన్సువాడ నియోజకవర్గంలోని ఆలయాల్లో ఆదివారం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.నవమి ఉత్సవాలు ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుకుపున్నారు. నియోజకవర్గంలోని బాన్సువాడ, వర్ని, చందూర్, కోటగిరి, బీర్కూర్ తదితర మండలాల్లోని ఆలయాల్లో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా జరిపారు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. పలు పార్టీల నేతలు రామాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాముల వారి కళ్యాణానికి ప్రముఖులు పట్టు వస్త్రాలు అందజేశారు.

## ఘనంగా శ్రీసీతారాముల పల్లకి సేవ

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండల కేంద్రంలో శ్రీసీతారామాంజనేయ స్వామి ఆలయంలో ప్రథమ వార్షికోత్సవం బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని ఆదివారం సాయంత్రం పల్లకి సేవను ఆలయ కమిటీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పల్లకి సేవను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సాయి ప్రదీప్, ఉపాధ్యక్షులు బేగరీ భూషణ్, కోశాధికారి వెంకటరమణ, సభ్యులు కుదుకాల రాజు, మనోహర్, శ్రావణ్ సందీప్, నరేష్ దర్గాల, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెదురు బొంగుల దుకాణంలో అగ్ని ప్రమాదం

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలోని వర్ని చౌరస్తాలో గల వెదురు బొంగుల దుకాణంలోని ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. దింతో దుకాణంలోని కర్రలు, వెదురుబొంగులు, కాలి పోయాయి. స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు. సుమారు రూ. ఆరు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు అజయ్ ఆవేదన వ్యక్తం చేసాడు. రెండు రోజుల వ్యవధిలో నగరంలో ఇది రెండో అగ్ని ప్రమాదం కావడం గమనార్యం.

# సీతా రామచంద్రులు ప్రజలను చల్లగా చూడాలి

## -పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మనోజ్ కుమార్

సూర్య నిజాంసాగర్

సీతారామ చంద్రు లు ప్రజలను చల్లగా చూడాలని మొక్కుకున్నట్లు పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీకోటి మనోజ్ కుమార్ అన్నారు. ఆదివారం శ్రీరామనవమి పండగ సందర్భంగా మండలంలోని అచ్చంపేట,వడ్డేపల్లి గ్రామాల్లోని రామాలయాల్లో జరిగిన సీతారామ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరినీ సీతారామచంద్రులు చల్లని ఆశీస్సులతో ప్రజలందరినీ చల్లగా చూడాలని,



ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని, వర్షాలు పుష్కలంగా కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండేలా చూడాలని,భగవంతున్ని మొక్కు కున్నట్లు ఆయన తెలిపారు. శ్రీరామ నవమి వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు చీకోటి కిషోర్ కుమార్, పిట్లం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజారాం, మాజీ సర్పంచ్ సంధ్యారాణి ప్రజా పండరి, మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, బంజ గంగారాం ముత్యం రెడ్డి, వికాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ప్రభాకర్, విట్టల్ గౌడ్, షేక్ ముజీబ్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో సీతారాముల కల్యాణం

సూర్య, నాగిరెడ్డిపేట్

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని రామాలయంలో, మండలంలోని తాండూరు గ్రామంలోని రామాలయంలో ఆదివారం సీతారాముల కళ్యాణ మహోత్సవంను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో ఆలయ ధర్మకర్త మొలుగు అంజయ్య ఆధ్వర్యంలో సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ముందుగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి గుండా



రామాలయం వరకు సీతారాముల దేవతామూర్తులను పల్లకిలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయంలో సీతారాముల కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు, మహిళలు, పురుషులు వందలాదిగా తరలివచ్చి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మొలుగు అంజయ్య, స్థానిక ఎస్సై మల్లారెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు ,వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

సూర్య,బీర్కూర్

మండల కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోనే కాకుండా మండలంలోని కిష్టాపూర్ మరియు పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను నిర్వహించి మహా



అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కిష్టాపూర్ గ్రామంలో గత ఐదు రోజుల నుండి నిర్వహిస్తున్నటువంటి సప్త కార్యక్రమంలో కోలాటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉదయం నుండి గ్రామంలో యువత రామ నామ స్మరణలో శోభయాత్రలో ఉత్సవమూ ర్తులను ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని బీర్కూర్ కోదండ రామాలయం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డుపై న్యూసెన్స్ సృష్టించిన యువకులపై న్యూసెన్స్ కేసు

### - యువకుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

### - ఎస్సై బొజ్జ మహేష్

సూర్య,ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి- కామారెడ్డి ప్రధాన రోడ్డుపై శనివారం రాత్రి స్నేహితుని పుట్టిన రోజు జరుపుకుంటూ రోడ్డు పై బైక్ పెట్టీ బైక్ పై కేక్ ఉంచి, వాహనదారులకు, పాదచారులకు ఇబ్బంది కలిగేవిధంగా న్యూసెన్స్ సృష్టించిన యువకులను రాత్రి అదుపులో తీసుకున్నట్లు ఎస్ఐ. బొజ్జ



మహేష్ తెలిపారు. వారి పై న్యూసెన్స్ కేసు నమోదు చేశామన్నారు. ఆదివారము ఉదయం యువకుల తల్లి తండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఎవరైనా రోడ్లపై పుట్టిన రోజు వేడుకల పేరుతో న్యూసెన్స్ చెస్తే చర్యలు తప్పవున్నారు.

## మాజీ సర్పంచ్ ను పరమార్శించిన మాజీ జడ్పీ చైర్మన్ ద ఫెదర్ రాజు

సూర్య నిజాంసాగర్

మహమ్మద్ నగర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ కలవరాల గంగా గౌడ్ ను ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ దఫెధార్ రాజు



ఆదివారం రాత్రి ఆయన స్వగృహంలో పరామర్శించారు. మాజీ సర్పంచ్ గంగా గౌడ్ కాలికి గాయం కావడంతో ఆయన గత కొన్ని రోజులుగా హైదరాబాద్ లోని ఒక హాస్పిటల్లో చికిత్స పూర్తి చేసుకొని తిరిగి ఆయన స్వగృహానికి రావడంతో ఆయనను ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల మాజీ జడ్పీ చైర్మన్ దఫెధార్ రాజు ప్రమర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని అధైర్య పడవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, జక్సా నీ శ్రీనివాస్, మహేందర్ మిడత సాయిలు, మైత్రి సాయ గౌడ్, గొల్ల గోపాల్, వెంకా గౌడ్, గణపతి, తదితరులు ఉన్నారు,

## బోనాల్ ఎస్టీ సెల్ కమిటి నియామకం

సూర్య,లింగంపేట్



లింగంపేట్ మండలంలోని బోనాల్ తండా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ కమిటీని ఆదివారం ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావ్ ఆదేశాల మేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు పీర్ సింగ్ నాయక్ తెలిపారు.బోనాల్ గ్రామ పరిధిలోని వివిధ తండాలను కలుపుకొని బొనాల్ తండా కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా నియమించారు.ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా విశ్లావత్ శ్రీనివాస్ రోడ్ తాండ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బర్మావత్ సంతోష్ బంజారా తండా,జనరల్ సెక్రెటరీగా బానోత్ రాజు చింతలగుట్ట తండా,మాలావత్ పీరియా బర్మావత్ పరశురాం సభ్యులుగా ఎన్ను కోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో తండా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ, నల్ల పోచమ్మ లకు ఘనంగా బోనాలు. తీసిన మహిళలు

### - బోనాలు ప్రదర్శన లో నృత్యాలు చేస్తున్న శివసత్తులు



సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూరు గ్రామంలో ఆదివారం పెద్దమ్మ తల్లి ,నల్ల పోచమ్మ అమ్మవార్లకు గ్రామస్తులు వేరువేరుగా ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు నూతన వస్త్రాలు ధరించి, అందంగా అలంకరించిన బోనాలను తలపై పెట్టుకొని డప్పు వాయిద్యాలతో,డీజే చప్పుళ్ల మధ్య శివ సత్తులు నృత్యాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయాల వరకు వెళ్లారు. అనంతరం ఆలయాల చుట్టూ బోనాలు ఎత్తుకొని ప్రదక్షిణలు నిర్వహించి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామస్తులంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి 45వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్య నిజాంసాగర్

నిజాంసాగర్ మహమ్మద్ నగర్ మండలాల్లో భారతీయ జనతా పార్టీ 45వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఆదివారం కార్యకర్తల ఘనంగా జరుపుకున్నారు. మహమ్మద్ నగర్, నర్వ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ జెండాలను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ నగర్ మండల ఇన్చార్జి శివాజీ పాటిల్, మహమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళుతోంది అన్నారు. కార్యకర్తలంతా పార్టీ బలోపేతం కోసం కష్టపడి పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సతీష్, శ్రీకాంత్, రాంప్రసాద్, రాజా గౌడ్, స్వామి, సంతోష్,ప్రవీణ్, నాగరాజు,కృష్ణ, సంతోష్ పోశయ్య, వెంకట్రాంరెడ్డి, చౌహన్, సతీష్, ధర్మ,మోహన్, రాములు సాయిబాబా లతోపాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి సాధ్యం

### - బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు నీలం చిన్న రాజులు

సూర్య కామారెడ్డి

బిజెపి పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమని పార్టీ కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చినరాజులు అన్నారు. ఆదివారం భారతీయ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయా వార్డులలో పార్టీ జెండాలను ఎగురవేశారు. కామారెడ్డి పట్టణంలోని 46 వార్డులో భారతీయ జనతా పార్టీ జెండా ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నేతృత్వములు భారత అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బిజెపి గెల పని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మురళీధర్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి రవీందర్రావు స్టేట్ కౌన్సిల్ సభ్యులు విపుల్ జాయిన్ అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు మోటూరి శ్రీకాంత్ నాయకులు రవీందర్ విట్టల్ నరేందర్ వేణు భరత్ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేటలో అంగరంగ వైభవంగా సీత రాములోరి కళ్యాణం

### -ఎడ్లబండ్ల ప్రదర్శన

### -పలు గ్రామాల్లో అన్న సంతార్పణం

సూర్య,లింగంపేట్

లింగంపేట మండలంలోని వివిధ గ్రామాల్లో మండల కేంద్రంలోని రామాలయ మందిరంలో ఆదివారం సీత,రాముల కళ్యాణం అంగరంగ వైభవంగా వేద పండితుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు. సాయంత్రం లింగంపేట్ రామాలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన గ్రామస్తులు నిర్వహించారు.బానాపూర్,శెట్పల్లి, భవానిపేట్, వివిధ గ్రామాల్లో ప్రజలు శ్రీరామనవమి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో పలు గ్రామాల్లో భక్తులకు అన్న సంతార్పణం చేశారు.ఎలాంటి గొడవలు జరగకుండా లింగంపేట ఎస్సై వెంకట్రావు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.